


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 248 | సోమవారం | 25 మే 2026 | పేజీలు 8 | వెల : 05






## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం

# ఫిక్స్?

### ఏపీ, తెలంగాణ నేతలకు జాక్‌పాట్..!

### 20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..



- కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి చేరుకుంటున్న వేళ..
- అటు కేబినెట్ ప్రక్షాళన, ఇటు దేశవ్యాప్తంగా భారీ ఉత్సవాలకు బీజేపీ అధిష్ఠానం పక్కా ప్లాన్ రెడీ
- ముఖ్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీనియర్లకు, అలాగే ఏపీ, బీహార్‌లోని మిత్రపక్షాలకు ఈ పునర్వ్యవస్థీకరణలో సముచిత స్థానం దక్కబోతున్నట్లు సమాచారం.
- ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు
- పభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు
- కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని..

*ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.*

2



## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి



ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్

## రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

## మహిళల భద్రత కోసం

# అభయ-భవిత

- 3 లక్షల మందికి స్వీయ రక్షణపై శిక్షణ
- మహిళలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా అభయ-భవిత కార్యక్రమం
- స్వీయ రక్షణపై మహిళలు, చిన్నారులకు అవగాహన కార్యక్రమాలు
- 200 మంది వాలంటీర్ల ద్వారా ఆరు రాష్ట్రాల్లో కార్యక్రమాల నిర్వహణ



**అమరావతి**

సమాజంలో మహిళలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా అభయ-భవిత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల్లో మూడు లక్షల మంది బాలికలు, యువతులను అఘాయిత్యాల నుంచి స్వీయ రక్షణ పొందేలా అభయ పౌండేషన్ ద్వారా చైతన్య పరిచారు. దాదాపు ఇరవై ఏళ్లుగా అభయ పౌండేషన్ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది యువతకి ఉపాధి కల్పిం చింది. దక్షిణ భారతదేశంలోని పాఠశాలల్లో రెండేళ్లుగా చిన్నారుల కు స్వీయ రక్షణపై అవగాహన కల్పించే - మిగతా3లో




## ఎబోలా ప్రభావంతో అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- ప్రధాన ఎయిర్‌పోర్టులపై తీవ్ర నిఘా
- ఎబోలా వైరస్ వ్యాప్తిపై అప్రమత్తమైన ప్రభుత్వం
- కాంగో, ఉగాండా, సూడాన్ నుంచి వచ్చేవారికి వైద్యపరీక్షలు చేయాలని నిర్ణయం
- ప్రధాన విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి
- అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు

## వాణిజ్య కోర్టుల ఆర్థిక పరిమితిపై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలి

- కమర్షియల్ కోర్టుల ఆర్థిక పరిమితి పై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలన్న హైకోర్టు
- గతంలో జారీ చేసిన జీవో 609 ప్రకారం వాణిజ్య కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విస్తృత ధర్మాసనం




**అమరావతి**

వాణిజ్య కోర్టుల సవరణ చట్టంలోని సెక్షన్ 3(1ఎ)కి అనుగుణంగా వాణిజ్య సంబంధ వివాదాలను పరిష్కరించేటువంటి వాణిజ్య కోర్టుల ఏర్పాటు అదే విధంగా వాటి ఆర్థిక పరిమితి విచారణ పరిధిని నిర్ణయిస్తూ ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ఈ అంశంపై న్యాయమూర్తులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరి, జస్టిస్ బట్టు దేవానంద్‌తో కూడిన విస్తృత ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. విచారణ అనంతరం ఈ నెల 18న ఈ మేరకు తీర్పు వెలువడింది. కానీ విస్తృత ధర్మాసనంలో జస్టిస్ మానవేం ద్రనాథ్ రాయ్, జస్టిస్ దేవానంద్‌ల తీర్పులోని కొన్ని అంశా లతో జస్టిస్ తిల్హరి విభేదిస్తూ ప్రత్యేకంగా తీర్పు ఇచ్చారు. దాంతో వాణిజ్య కోర్టుల సవరణ చట్టం 2018 మే 3న అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం - మిగతా3లో

## లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు

- నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్-యూజీ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్



# మహిళల భద్రత కోసం అభయ-భవిత

-మొదటిపేజీ తరువాయి

సైనికుల్లాంటి వాలంటీర్లను అభయ పౌండేషన్ తయారు చేస్తోంది. మహిళలు యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇప్పటి వరకు 200 మంది వాలంటీర్ల ద్వారా ఆరు రాష్ట్రాల్లో పాఠశాల, కళాశాలల్లో విద్యార్థుల్లో ధైర్యసాహనాలు నింపే కార్యక్రమం ఉద్యమంగా సాగుతోంది.

**వేలాది మందికి ఉపాధి**

అనంతపురం జిల్లాలోని రోటరీపురంలో 20 ఏళ్ల క్రితం ఏర్పాటైన అభయ పౌండేషన్ మహిళలు, విద్యార్థులు, యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే యువతకు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వేలాది మందికి ఉపాధి చూపించింది. ఓవైపు ఉపాధి శిక్షణ ఇస్తూనే మరో వైపు సమాజంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ మధ్య కాలంలో మహిళలు, యువతులపై జరుగుతున్న అఘాయిత్యాల నుంచి వారిని రక్షించే మార్గాలపై అభయ పౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర దృష్టిపెట్టారు.

**200 మంది వాలంటీర్లకు శిక్షణ**

ఇందుకోసం అభయ-భవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు ఆరు రాష్ట్రాల్లో 200 మంది వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా మూడు లక్షల మంది బాలికలు, యువతులను చైతన్య పరిచారు. అభయ పౌండేషన్ లో తాము శిక్షణ పొంది విద్యార్థుల్లో ధైర్యసాహసాలు నింపుతూ అఘాయిత్యాలను అడ్డుకునేలా చైతన్య పరుస్తున్నట్లు వాలంటీర్లు చెబుతున్నారు.

**5 వేల మందికి ప్రత్యేక గొడుగులు**

అభయ పౌండేషన్ తెలంగాణ, ఏపీలో వేలాది మంది యువతకు డ్రైవింగ్, బ్యూటీషియన్, మొబైల్ ఫోన్ల రిపేరీ తదితర వాటిలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి చూపించింది. దీంతో పాటు రోడ్డు సైడు వ్యాపారులకు ఎండ, వర్షం నుంచి రక్షణ పొందేలా ఐదు వేల మందికి ప్రత్యేక గొడుగులు వితరణ చేసింది. చలికాలంలో రోడ్డుపక్కన ఫుట్ పాత్ పై నిద్రించే పదివేల మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అభయ పౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర



ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రోటరీపురంలో నిరంతరం యువతకు అనేక అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో వారిని వారే రక్షించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
దీనికి సంబంధించి ఇప్పటికే 200 మంది వాలంటీర్ల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం నింపే అభయ-భవిత కార్యక్రమం విజయవంతం కావడంతో కొత్తగా మరో 60 మంది వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు. ఏపీ, తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అరవై మంది వాలంటీర్లకు అభయ పౌండేషన్ రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తోంది. ఈ వాలంటీర్లు వారి ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల్లో చిన్నారులు, యువతుల్లో చైతన్యం తీసుకరానున్నారు.

**అఘాయిత్యాలను ఎదుర్కోవడంపై అవగాహన:**

గత రెండేళ్లలో వాలంటీర్ల శిక్షణ కోసం అభయ సంస్థ వ్యవస్థాపకులు బాలచంద్ర రూ. 8 లక్షల వ్యయాన్ని చేశారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు అభయ-భవిత కార్యక్రమంలో ప్రత్యేకంగా పోస్టర్లు తయారు చేయించి, ఆ చిత్రాలను చూపిస్తూ పాఠశాల్లో అఘాయిత్యాలను ఎదుర్కోవడంపై అవగాహన కల్పిస్తున్నారు. తమ వాలంటీర్లు ఇప్పటికే మూడు లక్షల మంది బాలికలు, యువతుల్లో చైతన్యం తీసుకొచ్చారని అభయ సంస్థ పౌండర్ బాలచంద్ర చెబుతున్నారు. బాలికలు, మహిళలపై అఘాయిత్యాలను ఎదుర్కోడానికి స్వీయ రక్షణ పొందేలా వారిని తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు అభయ పౌండేషన్ బాలచంద్ర చెబుతున్నారు. భవిష్యత్తులో అభయ-భవితను గ్రామస్థాయికి తీసుకెళ్లేలా ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు.

# అనంతలో తమ్ముళ్ల మధ్య లుకలుకలు

**అనంతపురం :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీ అధిష్టానం నాయకులంతా కలిసి పనిచేయాలని సూచిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం వర్గపోరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల నియామకాల తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుం టున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ విభేదాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లవి బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. మొదట్లో ఆమె సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు సన్నిహితంగా వ్యవహరించారని, ఆ కారణంగానే ఆమెకు పదవి లభించిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపించింది. అయితే తరువాత పరిస్థితులు మారిపోయాయి. కొన్ని వ్యవహారాల్లో ఎమ్మెల్యేకు, చైర్‌పర్సన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తో పల్లవి దగ్గరయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. దీంతో స్థానికంగా రెండు వర్గాల మధ్య పోటీ వాతావరణం మరింత పెరిగిందని అంటున్నారు. ఈ పరిణామాలను గమనించిన ఎమ్మెల్యే వర్గం మార్కెట్ యార్డ్ కమిటీలోని ఇతర సభ్యులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కమిటీ కార్యకలాపాలు కూడా రెండు వర్గాల ప్రభావంతో సాగుతున్నాయని చెబుతున్నారు. సభ్యులు, చైర్‌పర్సన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమావేశాలు, కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవ డానికే ఇష్టపడని పరిస్థితి ఏర్పడిందని స్థానిక నేతలు అంటున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తన అనుచరులతో సమావేశాలు



నిర్వహించడం, స్థానికంగా అసంతృప్తిగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవడం వంటి పరిణామాలు రాజకీయం గా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఆయనకు అవకాశం రాకపోవడం, తర్వాత నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడం ఆయన వర్గంలో అసంతృప్తిని పెంచిందని భావిస్తున్నారు. ఈ పరిస్థితులు ఎమ్మెల్యే వర్గానికి అసహనాన్ని కలిగిస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరువర్గాల మధ్య విభేదాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తుండటంతో పార్టీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారని అంటున్నారు. సీనియర్ నేతలు ఇప్పటివరకు జోక్యం చేసుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం సమయానికి స్పందించి నాయకుల మధ్య సమన్వయం తీసుకురాకపోతే ఎన్నికల సమయానికి సమస్య మరింత పెద్దదయ్యే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు

# కాకినాడ నుంచే వర్మ రాజకీయం

**కాకినాడ :** పిఠాపురం రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మపేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి. అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ కు వెళ్లి అక్కడే ఉంటున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది



ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం. పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట. అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం. తమ పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తుంటే వారిని నిరాకరించడం ఎలా సాధ్యమవుతుందని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ క్యాడర్ తనతోనే ఉందని ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే కాకినాడలో వర్మను కలిసేందుకు వస్తున్న నాయకుల సంఖ్య పెరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన వర్గాలు మాత్రం ఈ వ్యవహారంపై అసంతృప్తితో ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఎబోలా ప్రభావంతో అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ కేసులు, మరణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

**ప్రధాన విమానాశ్రయాలపై నిఘా తీవ్రం**

కాంగో, ఉగాండా, సూడాన్ వంటి ఎబోలా ప్రభావిత ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో నిఘా తీవ్రం చేశారు. ప్రత్యేక హెల్ప్ డెస్కులు, స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే లేదా అనుమానం వస్తే, అలాంటి వారిని వెంటనే ప్రత్యేక క్వారంటైన్ కేంద్రాలకు తరలించి వైద్యం అందించనున్నారు. ఏపీలోని ప్రధాన ఓడరేవుల అధికారులు కూడా తగిన ముందుజాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య అధికారులకు మంత్రి సత్యకుమార్ ఇప్పటికే ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య సిబ్బందిని, క్షేత్రస్థాయి అధికారులను నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు.

**భారత్ అప్రమత్తం**

ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా సహా పలు దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి మరోసారి ప్రపంచ ప్రజారోగ్య ఆందోళనలను పెంచింది. ఈ క్రమంలో భారత్ అప్రమత్తమైంది. ఎబోలా వ్యాప్తిని నిశితంగా గమనిస్తున్నామని భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. దేశంలోకి ఈ వ్యాధి ప్రవేశించకుండా నిఘా పెట్టామని పేర్కొన్నారు. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) ఈ పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తోందని వెల్లడించారు.

**అప్రమత్తం అవసరం**

కొవిడ్-19 మహమ్మారి తర్వాత భారతదేశ ఆరోగ్య సన్నద్ధత గణనీయంగా మెరుగుపడిందని మేదాంత ఆస్పత్రిలోని ఇంటర్నల్ మెడిసిన్, రెస్పిరేటరీ విభాగాధిపతి డాక్టర్ రణదీప్ గులేరియా అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పుడు బలమైన ప్రయోగశాలల నెట్‌వర్క్‌లు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ అకారణ జ్వరం, రక్తస్రావ లక్షణాలతో వచ్చే అంతర్జాతీయ ప్రయాణికులకు చికిత్స అందించేటప్పుడు ఆస్పత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎబోలా వ్యాప్తి గురించి భారతీయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

**ఎబోలా వైరస్ లక్షణాలు ఏంటంటే?**

ఎబోలా వైరస్ గబ్బిలాల నుంచి మనషులకు సోకుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ సోకిన వారిలో కనిపిస్తాయి.

## వాణిజ్య కోర్టుల ఆర్థిక పరిమితి పై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలి: హైకోర్టు

-మొదటిపేజీ తరువాయి

రూ.3 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య వివాదం ఉన్న పిటిషన్లను పరిష్కరించేందుకు ప్రతి జిల్లాకు సీనియర్ సివిల్ జడ్జి కేడర్‌తో ఓ కమర్షియల్ కోర్టు ఏర్పాటు చేసేలా హైకోర్టు పరిపాలన కమిటీ 2019 మార్చి 25న తీర్మానం చేసి, ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

**జీవో 609 ను అనుసరిస్తూ**

ఆపై నాలుగేళ్ల తర్వాత 2023 జూన్ 5నప్రభుత్వం జీవో 609 జారీ చేస్తూ 13 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను సీనియర్ సివిల్ జడ్జి కేడర్‌తో కమర్షియల్ కోర్టులుగా మారుస్తూ ఉత్తర్వులిచ్చింది. కానీ ఆ తర్వత కాలంలో అవి కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప ఉపయోగం లేకుండా పోయింది. దాంతో తాజాగా జీవో 609 ప్రకారం కమర్షియల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. జిల్లా జడ్జి కేడర్ కోర్టులకు రూ.50 లక్షలకు పైబడిన వివాదాలను పరిష్కరించే అధికారాన్ని కల్పిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది. విజయవాడ, విశాఖలోని వాణిజ్య ప్రత్యేక కోర్టులు రూ.కోటి, అంతకంటే ఎక్కువ నిర్దేశిత విలువ కలిగిన వాణిజ్య వివాద పిటిషన్లను విచారించే పరిధి కలిగి ఉంటాయి. సెక్షన్ 3(1ఏ) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనంత వరకు రూ.3 లక్షల నుంచి రూ.కోటి లోపు విలువ గల వాణిజ్య వివాదాల పిటిషన్లను విజయవాడ, విశాఖపట్నంలోని కమర్షియల్ కోర్టుల్లో వేయడానికి వీల్లేదు. ఆ కేసులను ఆయా పరిధిలోని సాధారణ సివిల్ కోర్టుల్లో దాఖలు చేసుకోవచ్చని జస్టిస్ తిల్హరి తన తీర్పులో పేర్కొన్నారు. అదే విధంగా సవరణ చట్టం అమల్లోకి వచ్చిన 2018 మే 3 తేదీ నాటికి తమ వద్ద పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను సివిల్ కోర్టులు విచారించొచ్చు. ఆ తర్వాత దాఖలైన పిటిషన్లపై సెక్షన్ 3(1ఏ) కింద ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్‌కు లోబడి విచారణను కొనసాగించవచ్చని సూచించారు. ఈ తీర్పును ఏజీ, సీఎస్, న్యాయశాఖ కార్యదర్శికి పంపాలని రిజిస్ట్రీని ఈ సందర్భంగా ఆదేశించారు.

## భూమా మౌనికకు దారేది...

**కర్నూలు :** భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరఫున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

**- దేవాలయాల కంటే ముందుగానే తెరుచుకుంటున్న వైన్ షాపులు**



**వేముల కదిలించే వార్త మే 24**

వేముల మండలం బెస్తవారిపల్లె సమీపంలో ఉన్న ఓ వైన్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా 24 గంటల పాటు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉదయం వేళల్లోనే షాపు తెరిచి ఉండటంతో పాటు అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం అందుబాటులో ఉండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన సమయాలను పట్టించుకోకుండా నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యం బారిన పడుతూ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపు వద్ద రాత్రివేళ మద్యం సేవించి గుంపులుగా తిరుగుతున్న వ్యక్తుల కారణంగా మహిళలు, విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నట్లు చెబుతున్నారు.ఇక గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.బెస్తవారిపల్లెలో జరుగుతున్న ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ‘మీ రక్షణ - మా బాధ్యత’ అవగాహన సదస్సు

**- రూరల్ సీఐ శాంతిలాల్, ఎస్సై ఘణ మద్దిలేటి చొరవ**

**తొండూరు కదిలించే వార్త మే 24 :**

స్థానిక తొండూరు సభా భవనంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ‘మీ రక్షణ - మా బాధ్యత’ పేరుతో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్,తొండూరు ఎస్ఐ ఘన మద్దిలేటి ఈ కార్యక్రమానికి హాజరై గ్రామస్తులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత,సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు,డయల్ 112,

శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రజలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం మరిచి మైనింగ్ మాఫియా ప్రజా ధనాన్ని కొల్లగొట్టడమే లక్ష్యం

**- పార్థసారథి హుందాగా రాజకీయాలు చేస్తే మంచిది**
**- వైయస్ కుటుంబం గురించి ఏది పడితే మాట్లాడితే సహించేది లేదు**
**- వేముల మండల వైసీపీ నాయకులు**



**పులివెందుల కదిలించే వార్త మే 24**

తెలుగు దేశం పార్టీ కి చెందిన పేర్ల పార్థసారథి రెడ్డి చేసిన విమర్శలు పూర్తిగా అవాస్తవమైనవి అని వేముల మండల నాయకులు తీవ్రంగా ఖండించారు, సందర్భంగా ఆదివారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,పేర్ల పార్థ సారథి రెడ్డి మొగుడిని కొట్టి మొగసాలుకి ఎక్కినట్లు అన్న చందంగా అన్యాయంగా రాజారెడ్డి ని పొట్టన పెట్టుకొని మళ్లీ తనకే అన్యాయం జరిగిందని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు, జిల్లాలో పూర్తిగా ఫ్యాక్షన్ ను అంతమొందించిన ఘనత వైయస్ కుటుంబందే అని పేర్కొన్నారు, మీకు పదవులు రావాలంటే ప్రజలకు మంచి చేసి మీ అధినాయకుడి దగ్గర పదవులు పొందాలే కానీ ఇలాంటి సత్య దూరమైనా ఆరోపణలు చేయడం సరికాదన్నారు, రెండేళ్లు గడుస్తున్నా ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కనీసం రైతులకు సాగునీరు అందించే పరిస్థితి లేదని,గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వైసిపి అధికారం లో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం గురించే జగన్ పాటు పడ్డారని , కానీ మీరు ప్రజా సంక్షేమం మరిచి మైనింగ్ మాఫియా చేసుకుంటూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు పులివెందుల లో మళ్లీ ఫ్యాక్షన్ పునరావృతం అయ్యేలా మీరు చేసే ఆరోపణలు ఉన్నాయి అని రాజకీయాలు హుందాగా చేయాలని, వైఎస్ కుటుంబం గురించి ఏది పడితే అది మాట్లాడితే సహించేది లేదని గ్రామస్థాయిలో ఉండే వైసీపీ నాయకులు కూడా చీము నెత్తురు తోనే బ్రతుకుతున్నామని , ఇకనైనా సౌమ్యంగా రాజకీయాలు చేయాలని హితవు పలికారు.. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ సాంబశివ రెడ్డి, జెడ్పిటిసి బయపురెడ్డి, వేముల మాజీ సర్పంచ్ రాఘవ రెడ్డి, ఎంపీపీ గంగాదేవి వెంకట నారాయణ,ఎంపీటీసీలు మల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి , పేరం గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లు మదర్సా వల్లి, రాధాకృష్ణయ్య, డిసిసి మాజీ వైస్ చైర్మెన్ ఆంజనేయులు, కో ఆప్షన్ మహబూబ్ పీరా, నాయకులు చలమారెడ్డి, రాజారెడ్డి, వేముల చలపతి, నాగభూషణం, గంగాధర్, మల్లారెడ్డి, శ్రీనివాసులు, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**- పొలంలోనే గడ్డి మందు తాగి బలవన్మరణం**
**- అరటి పంట నష్టాలతో తీవ్ర మనస్తాపం**
**- రూ.18 లక్షల అప్పులు.. కుటుంబంలో విషాదం**



**పులివెందుల కదిలించే వార్త మే 24:-**

అప్పుల ఊబిలో చిక్కుకుని మరో రైతు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన వైఎస్సార్ కడప జిల్లాలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఇ.కొత్తపల్లె గ్రామానికి చెందిన రైతు బాల కృష్ణమూర్తి (42) అప్పుల భారాన్ని తట్టుకోలేక పొలంలోనే గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల మేరకు.. బాల కృష్ణమూర్తికి స్వంతంగా 1.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సాగునీటి కోసం మూడు బోర్లు వేయించగా భారీగా అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చేందుకు అదనంగా ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి పంట సాగు చేశారు. అయితే అరటి పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, పెట్టుబడులు పెరగడం వల్ల తీవ్ర నష్టాలు చవిచూశారు.ఈ క్రమంలో ప్రైవేట్ వ్యక్తుల వద్ద సుమారు రూ.18 లక్షల వరకు అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మనస్తాపానికి గురైన బాలకృష్ణమూర్తి శనివారం సాయంత్రం తన పెద్ద కుమారుడికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పినట్లు తెలిసింది. అనంతరం పొలంలోనే గడ్డి మందు తాగారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను పులివెందుల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




### రైతుల ఆత్మహత్యలపై ఆందోళన

వ్యవసాయానికి పెట్టుబడులు పెరగడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రైవేట్ అప్పుల ఒత్తిడి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తాళ్లపల్లి పీహెచ్‌సీలో ప్రజలకు సరైన వైద్య సేవలు అందలేదు

**- సిపిఎం నాయకుడు మనోహర్.**

**వేంపల్లె కదిలించే వార్త మే 24**

వేంపల్లె మండలంలోని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, పులివెందుల నియోజక వర్గం బాధ్యుడు మనోహర్, పులివెందుల సిపిఎం నాయకుడు గఫూర్ లు ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ పృథ్వి కుమార్ రెడ్డిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రతి రోజూ ఆలస్యంగా విధులకు రావడంతో పాటు ముందుగానే విధుల నుండి వెళ్లిపోవడం వల్ల తాళ్లపల్లి, టి.వెలమవారిపల్లె, బక్కన్నగారిపల్లె తో పాటు ఇతర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రవాణా సౌకర్యం తక్కువగా ఉన్న గ్రామాల ప్రజలు వైద్యం కోసం పీహెచ్‌సీకి వస్తున్నప్పటికీ వారికి సరైన సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యతను విస్మరించి ఆరోగ్య సిబ్బంది వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.డాక్టర్ పృథ్వి కుమార్ రెడ్డి తన విధానాన్ని మార్చుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని మనోహర్ హెచ్చరించారు.




# శిథిలాల కింద చిక్కుకున్న సరోజమ్మను సురక్షితం

**- కూలిన మిద్దె - తృటిలో బయటపడిన వృద్ధురాలు**



తొండూరు కదిలించే వార్త మే 24

తొండూరు మండల పరిధిలోని మల్లేల గ్రామంలో ఆదివారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన వృద్ధురాలు రామిరెడ్డి సరోజమ్మ ఇంట్లో ఉండగా ఒక్కసారిగా ఇంటి మిద్దె కూలి కిందపడింది. శబ్దం విన్న స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. అదే సమయంలో గ్రామంలో ఉన్న వైకాపా మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. చుట్టుపక్కల వారి సాయంతో శిథిలాల కింద చిక్కుకున్న సరోజమ్మను సురక్షితంగా బయటకు తీశారు. ఆమెకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వృద్ధురాలు ప్రాణాలతో బయటపడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించిన రవీంద్రారెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# కరుణించి కాపాడమ్మ అంకాలమ్మ తల్లి

**- ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**



పులివెందుల కదిలించే వార్త మే 24

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బండి రామముని రెడ్డి

**- పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి**
**- పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటా**



తొండూరు కదిలించే వార్త మే 24 :

తొండూరు మండలం పరిధిలోని సంతకోవ్వూరు గ్రామానికి చెందిన వైకాపా మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి అనారోగ్యంతో కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి రామముని రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎంపీ వెంట జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శశికాంత్ రెడ్డి,తొండూరు మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి,వైకాపా నాయకులు బండి హరి ముకుందా తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో, భక్తిభావంతో పండుగ జరుపుకోవాలి

**- బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతలపై పోలీసుల దృష్టి**
**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**




తొండూరు కదిలించే వార్త మే 24 :

ఈ నెల 28వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రజలు శాంతియుత వాతావరణంలో,భక్తిభావంతో పండుగ జరుపుకోవాలని ఆదివారం పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్,ఎస్సై ఘన మద్దిలేటి సూచించారు. తొండూరు మండలంలో ఎటువంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. పండుగ రోజున మండల వ్యాప్తంగా పోలీస్ పికెటింగ్,పెట్రోలింగ్ ఉంటుందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని,అన్ని మతాల వారు సామరస్యంగా పండుగ జరుపుకోవాలని సీఐ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# లారీ చక్రాల శబ్దాల మధ్య మొదలైన ప్రయాణం.

## - డాక్టర్ విజయంతో ముగిసిన తండ్రి కల



వేంపల్లె కదిలించే వార్త మే 24

పేదరికం మధ్య పుట్టిన ఒక కల,కష్టాల మధ్య పెరిగిన ఒక ఆశ నేడు ఆ కల నిజమైంది. సాధారణ లారీ డ్రైవర్‌గా కుటుంబాన్ని పోషించిన మహబూబ్ బాషా కుమారుడు డా. సమీర్ బాషా ఎంబీబీఎస్‌ను ఫస్ట్ క్లాస్‌తో పూర్తి చేసి కుటుంబానికి అపారమైన ఆనందాన్ని అందించారు.జీవితమంతా రోడ్లపైనే గడిపిన తండ్రి, తన పిల్లలు మాత్రం మంచి స్థాయికి చేరాలని ఎన్నో త్యాగాలు చేశారు. ఎండలు, వర్షాలు, నిద్రలేని రాత్రులు, అలసటతో కూడిన ప్రయాణాలు ఇవన్నీ తన కుమారుడి భవిష్యత్తు కోసం మహబూబ్ బాషా మౌనంగా భరించారు.తల్లి కౌసర్ ప్రేమ, అన్న డా. ఉమర్ బాషా అండదండలు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సమీర్ బాషా వైద్య విద్యలో విజయం సాధించారు. ఒక లారీ డ్రైవర్ కుమారుడు డాక్టర్ కావడం ఇప్పుడు ఎంతోమంది పేద కుటుంబాల పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భావోద్వేగంతో మాట్లాడుతూ,తండ్రి పడిన ప్రతి చెమట చుక్క కు నేడు విలువ దక్కింది. ఆయన జీవిత కష్టం మా కుటుంబ గర్వంగా మారింది అని ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక ప్రజలు, బంధుమిత్రులు డా. సమీర్ బాషాకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# గోవధ నిషేధ చట్టం అమలు చేయండి.

## - భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.



వేంపల్లె కదిలించే వార్త మే 24

బక్రీద్ పండుగ సందర్భంగావేంపల్లె పట్టణంలో గోవధ జరగకుండా గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.ఈ మేరకు ఆదివారం నాడు వేంపల్లె పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తహీర్ హుస్సేన్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు.అలాంటి శాస్త్రాలను హిందూ సమాజం పాటిస్తూ వస్తోందని అన్నారు. గో హత్య మహా పాతకం అని, గోవుల అక్రమ రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఏ ప్రాంతంలో కూడా గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటి పనులు చేయకూడదనే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.సదరు ఆదేశాలు పట్టణంలో అమలు పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. హిందువుల మనోభావాలను గౌరవించాలని కోరామన్నారు. గోవధ లాంటి చర్యలకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామచంద్రా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ బిజెపి నాయకులు మునగల రాము, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం


## - కార్యక్రమం విజయవంతం సహకరించాలని పిలుపు ఎంపీ



పులివెందుల కదిలించే వార్త మే 24

వైసీపీపార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లు ఇన్చార్జిలతో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించనున్నారు. పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరియం నందు జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజక వర్గస్థాయి నాయకులు ఏజెంట్లతో రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పై అవగాహన సమావేశం, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు మారిన వివరాల అప్డేట్ వంటి అంశాలతో బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతగా వ్యవహరించే విధంగా దిశా నిర్దేశం చేయనున్న నేపథ్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు నాయకులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం సహకరించాలని పార్టీ అధినేతలు పిలుపునిచ్చారు.

# ప్రతి ఆదివారం ఉచిత వైద్యం



కడప మే 24 కదిలించే వార్త

నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న ఓరా హాస్పటల్ నందు ప్రతి ఆదివారం ఉచిత వైద్యం అందిస్తున్నామని డాక్టర్ ఇందిరెడ్డి యామిని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఓరా హాస్పటల్ అనేది హైదరాబాదులో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తుంది. ఇప్పుడు కడపలో కూడా హాస్పటల్ నడుపుతున్నామని తెలిపారు. మా హాస్పిటల్ నందు మొటిమలు, అలర్జీ, గజ్జి, తామర, చుండ్రు ,బట్టతల, గోర్లు సమస్యలు, మంగు, నల్ల మచ్చలు, పులిపిర్లు ,సోరియాసిస్ , బొల్లి, తెల్ల మచ్చలు ,సుఖ వ్యాధుల కు సంబంధించిన వ్యాధులను చూస్తాం. అత్య ఆధునికమైన వైద్య పరికరాలతో చికిత్స అందించగలమని వారు తెలిపారు. కడప ప్రజలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాలకు వెళ్లకుండా కడపలోని ఈ వ్యాధులకు చికిత్స కలదని కడప ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి: మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ అలీ అక్బర్



కడప మే 24 కదిలించే వార్త

గోసంరక్షణ పేరుతో జరుగుతున్న హింస ఆగాలి, దేశంలో మత సామరస్యం పెరగాలన్న ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్ డిమాండ్ చేశారు. ఆదివారం కడప నగరంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముస్లిం సోదరులు మన మెజారిటీ హిందూ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ ఆవు వధను పూర్తిగా మానుకోవాలని అలాగే ఎవరైతే రైతులు ఆవులను అమ్మకానికి తరలిస్తున్నారో వారిలో అత్యధిక శాతం రైతులు హిందూ మతస్తులు ఉంటారని అలా అమ్మకానికి తీసుకుని వచ్చిన రైతుల వీడియోలను ముస్లిం సోదరులు వీడియో రికార్డు చేసి చట్టానికి పట్టించాలని ఎస్ అలీ అక్బర్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. "బక్రీద్ పండగ సందర్భంగా ఖుర్బానీ కోసం జంతువుల కొనుగోలు, అమ్మకాల రూపంలో ముస్లిం సమాజం తరపున వేల కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి. అయితే గోసంరక్షణ పేరుతో జంతువులను లాక్కోవడం, ముస్లిం సమాజంపై చిత్రహింసలు చేయడం పరిపాటిగా మారింది. కావున ఆవును కొనడం గానీ, అమ్మడం గానీ పూర్తిగా నిరోధించాలంటే, ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# పులివెందుల ప్రాంత అభివృద్ధి వైయస్ కుటుంబీకుల చలువే

## - అభివృద్ధి రాజకీయం మాది- ఫ్యాక్షన్ రాజకీయం మీది
## - బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి
## - బీటెక్ రవి వ్యాఖ్యలపై వైకాపా నాయకుల మండిపాటు




పులివెందుల కదిలించే వార్త మే 24

పులివెందుల ప్రాంత అభివృద్ధికి ముమ్మాటికి వైయస్ కుటుంబీకుల చలువే అని, అభివృద్ధి రాజకీయం వైయస్ కుటుంబంది కాగా ఫ్యాక్షన్ రాజకీయం బీటెక్ తెదేపా నాయకులదని ఇప్పటికైనా బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైకాపా నాయకులు పేర్కొన్నారు. వైయస్ కుటుంబం పై బీటెక్ రవి చేసినటువంటి వ్యాఖ్యలపై ఆదివారం జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వైకాపా నాయకులు మాట్లాడుతూ అధికారం లో ఉంటే తప్ప ఎమ్మెల్సీగా, మీ సతీమణి జెడ్పిటిసి గా గెలిచే అవకాశం లేదని, వైయస్ కుటుంబ సభ్యులు ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారైతే ఈ రోజు టీడీపీ నాయకులు పులివెందులలో తిరిగే పరిస్థితి లేదని, బీటెక్ రవి స్వంత గ్రామంలో ఎంపీటీసీ గా నువ్వు, 1983 లో చంద్రబాబు ఎమ్మెల్యే గా ఓడిపోవడం వాస్తవమో కాదో తెలిపాలని, కడప జిల్లా నుంచి ఫ్యాక్షన్ ను ప్రారదోలిన చరిత్ర వైయస్ కుటుంబానిదేనని, 1975 నుంచి ప్రతి ఫ్యాక్షన్ గ్రామం నుంచి రెండు వర్గాల వారిని ఏకం చేసిన ఘనత వైయస్ కుటుంబానిదే , మీకు పులివెందుల లో ప్రజాభిమానం లేకనే గెలవలేని స్థితిలో అడ్డదారి లో గూండాలను, పోలీసులను అడ్డుపెట్టుకొని జెడ్పిటిసి ఎన్నికల్లో నీ సతీమణి ని అనైతికంగా గెలిపించుకోవడం వాస్తవం కాదా, ఈ రోజు పులివెందుల ప్రాంతం ప్రశాంతంగా, సస్యశ్యామలంగా అభివృద్ధి చెందింది అంటే దానికి కారణం వైయస్ కుటుంబీకులదే, చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలోనే రాజారెడ్డి ని అత్యంత కిరాతకంగా హత్య చేయించి వారిని ఎన్టీఆర్ భవన్ లో దాచిపెట్టిన దుసంస్కారం తెలుగు దేశం పార్టీది, గడిచిన రెండేళ్లలో పులివెందులలో అభివృద్ధి మాట దేవుడెరుగు పులివెందుల అంటే జూదం, ఇసుక మాఫియా మైనింగ్ మాఫియాలకు పెట్టింది పేరు లా మార్చిన ఘనత బీటెక్ రవిది అన్నది సత్యమని, చంద్రబాబు నీచ రాజకీయాలు, వెన్నుపోటు హత్య రాజకీయాలు రాష్ట్రానికే కాదు దేశం మొత్తానికి కూడా తెలుసునని, బీటెక్ రవి ఇకనైనా వైయస్ కుటుంబం గురించి నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమం లో మాజీ ఛైర్మెనలు వరప్రసాద్ , చిన్నప్ప, జిల్లా అధికార ప్రతినిధులు సర్వోత్తమ రెడ్డి, దశరథరామిరెడ్డి, రాష్ట్ర నూర్బాష సంఘం అధ్యక్షుడు రసూల్,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొట్టలలో ఘనంగా డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన



కడప మే 24 కదిలించే వార్త

మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలోని కొత్తకొట్టలు గ్రా మంలో పండుగ వాతావరణం నెల కొంది. భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత శిల్పి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కొత్తకొట్టలు గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా, భక్తిశ్రద్ధ లతో ఆదివారం అత్యంత ఘనం గా ప్రతిష్ఠించారు. సమా జంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని ధారపోసిన ఆ మహనీయుని విగ్రహాన్ని ప్రతి ష్ఠించుకోవడం పట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివా ళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసా హెబ్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, దేశంలోని అణగారిన, పీడిత వర్గాల విముక్తి కోసం పోరాడిన యుగపురుషుడని కొనియాడారు. ఆయన ఆశయా లను ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, కొత్తకొ ట్టలు గ్రామ ప్రజలు ఎదుర్కొంటు న్న స్థానిక సమస్యలపై ఆయన స్పందిస్తూ ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటా నని, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎస్సీ సంక్షేమ సంఘం బీసీ గౌరవ అధ్యక్షులు బత్తల సుబ్బారాయుడు యాదవ్ ప్రజా నాయకులు మొగిలికాల్వ నాగార్జున, ఎమ్మార్పీఎస్ (ఎం ఆర్ పి ఎస్) రాష్ట్ర సభ్యులు మిద్దె వెంకట రమణ, ఎమ్ఎస్పీ (ఎం ఎస్ పి) మైదుకూరు మండల అధ్యక్షులు పాములేటిగాళ్ళ ఓబన్న, మహిళా నాయకురాలు విజయరాణి, ఏపీ దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి ఎల్ల య్య, ఏపీ దళిత వేదిక కడప జిల్లా కన్వీనర్ ఓబులేసు, మాల మ హానాడు నాయకులు ఉప్పల పాటి కుమార్, పసల సం సోను, పసల సంతోసమ్మ, పసల దానం, ఆటో రమణ, పిల్లి రామ సుబ్బ మ్మ,పసల చిన్న పుల్ల య్య, చిన్న ఓబులే సు,తదిత రు లు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి అంజలి ఘ టించారు.

# కొప్పుల విజయ్ కుమార్ కు అంతర్జాతీయ స్థాయిలో అవార్డు ప్రధానం




కడప/పాండిచ్చేరి మే. 24 కదిలించే వార్త

సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ కు శనివారం పాండిచ్చేరిలో ఆసియాన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో సామాజిక సేవ -- లీగల్ ప్రొఫెషనల్ రంగంలో విశిష్ట సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన " గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ అవార్డు " ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను కొన్ని సంవత్సరాలనుండి సామాజిక సేవలో ఉంటూ, బడుగు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తూ అందరికీ స్ఫూర్తి దాయకంగా ఉన్నామని అందువల్లే ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోవడం జరిగిందన్నారు. తనకు నిరంతరం వెంట ఉండి సహకారంగా, ప్రోత్సాహం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఛాన్సలర్ డా. ఏపీ కరాటే శ్రీనాథ్ మాట్లాడుతూ మీ విశిష్ట సేవలు, సామాజిక నిబద్ధత, న్యాయ రంగంలో మీ అసాధారణ ప్రతిభ దేశానికే ఆదర్శం అని కొనియాడారు. మీ కృషి మరెందరికో స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి మరెన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకొని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ ల కుటుంబాలను ప్రభుత్వం

## - వెంటనే ఆదుకోవాలి.
## - 8 సం, గా 8 రూ, కూడా వేతనంలో పెరుగుదలలేదు.
## - తీవ్రమవుతున్న ఆర్థిక ఇబ్బందులు .
## - అర్థాకళితో ఆవేదనకు గురై ప్రాణాలు
## - వదులుతున్న విఆర్ఏ లు.
## - ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్.



కడప మే 24 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు యొక్క కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లిపోగు నాగేశం. కొమ్మద్ది ఈశ్వరయ్య, లు కడప లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 వేల మంది వీఆర్ఏలు కేవలం 10,500 రూ,, వేతనంతో 8 సం,, గా 8 రూ,, కూడా వేతనంలో పెంపుదల లేదు అయినా కూడా చేసేది ఏమీ లేక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేరుకు మాత్రం రెవిన్యూ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం అయినప్పటికీ వీరి కుటుంబాలు ఇంటిల్లపాది అర్ధాకలితో అలమటిస్తున్నారని తీవ్రమైన అప్పులు. ఆర్థిక ఇబ్బందులు. పెరిగిన నిత్యావసర ధరలతో తల్లడిల్లుతూ ఆవేదనకు గురై వీఆర్ఏలు నిర్దాక్షిణ్యంగా ప్రాణాలు వదులుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. దాదాపు 54 ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రభుత్వవిధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నారని వేతనం మాత్రం తాత్కాలిక వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30 శాతం నుండి 70 శాతం వరకు పెంచాలని నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని మొదలుకొని అధిక శాతం రాష్ట్ర మంత్రులకు , రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా వీఆర్ఏల సమస్యల పైన ప్రభుత్వ స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 సం,, 8 రూపాయలు కూడా జీతంలో పెంపుదల లేదని కేవలం 10.500/- రూపాయలు వేతనం తో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొరకు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి.

## - ఎస్సై తాహిర్ హుస్సేన్.



వేంపల్లె కదిలించే వార్త మే 24

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ తాహిర్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై తాహిర్ హుస్సేన్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నిత్య పూజయా డ్రైవర్ డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.


# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గాఅడ్వకేట్ రామకృష్ణ రెడ్డి

**- పార్టీ కోసం,న్యాయ వాదిగా చేస్తున్న కృషికి గుర్తింపు**

**- టీడీపీ సీనియర్ నాయకులు ఘనసత్కారం**

పులివెందుల కదిలించే వార్త మే 24

ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)గా నియమితులైన పులివెందుల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు,అడ్వకేట్ రామకృష్ణ రెడ్డి ని పులివెందుల టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ డైరెక్టర్ మరియు ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాష ,గంగాధర్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి పాల్గొని, రామకృష్ణ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, పార్టీ పట్ల రామకృష్ణ రెడ్డి కున్న నిబద్ధతను, ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.పార్టీ కోసం,న్యాయ వాదిగా ఆయన ఎంతో కాలంగా చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపుగా ఈ పదవి లభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మార్తల జగన్ మోహన్ రెడ్డి, తెలుగు యువత వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ అధికార ప్రతినిధి ఖాసీం తదితర నాయకులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. తనను సత్కరించిన పార్టీ నాయకులకు, శ్రేయోభిలాషులకు రామకృష్ణ రెడ్డి



కృతజ్ఞతలు తెలుపుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ విద్యార్థినులకు విస్తృత అవగాహన కార్యక్రమం మహిళా డి.ఎస్.పి

**- పోక్సో చట్టం, మహిళల హక్కులు, లీగల్ లిటరసీపై ప్రత్యేక అవగాహన.**

**- మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్‌లు, బాల్య వివాహాల నివారణపై విద్యార్థినులకు సూచనలు. సీఐ**

**- లక్ష్యసాధనతో చదువులు, ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలపై విద్యార్థినులకు ప్రేరణ**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 మే

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్.ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో సీఐ తమిమ్ అహ్మద్ వారు, ×ఒ అదనపు ఏజేసీజే కోర్టు తిరుపతి ఏపీపీ శ్రీమతి సుజాత గారు మరియు శక్తి టీమ్ సభ్యులతో కలిసి తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ శిబిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 600 మంది విద్యార్థినులకు పోక్సో చట్టం, మహిళల హక్కులు, లీగల్ లిటరసీ అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్



మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినులు స్పష్టమైన లక్ష్యంతో చదువులు కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ ఉద్యోగాల ప్రాధాన్యత, ప్రస్తుతం మరియు భవిష్యత్తులో అందుబాటులో ఉన్న వివిధ ఉపాధి అవకాశాల గురించి వివరించి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు చట్టాలపై అవగాహన ప్రతి మహిళకు రక్షణ కవచంగా నిలుస్తాయని తెలియజేశారు

# బీటెక్ రవి లాంటి దమ్మున్న నాయకుడు లేకనే వైయస్ కుటుంబీకుల గెలుపు

**- సొంత వారిని హతమార్చే చరిత్ర వైయస్ కుటుంబానిది**

**- తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త మే 24



పులివెందులలో ప్రజలకు గట్టి భరోసా ఇచ్చి దేనికైనా దమ్ముగా నిలబడేటటువంటి బీటెక్ రవి లాంటి నేతలు లేకనే వైయస్ కుటుంబీకుల ప్రాధాన్యత కొనసాగిందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం సొంత మనసులోనే హతమార్చిన చరిత్ర వైఎస్ కుటుంబ ఘనత అని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైయస్ కుటుంబం పై ప్రజలలో ప్రస్తుత పరిస్థితిని గత పరిస్థితిని విజయ్ తెలియజేస్తూ వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డి, ప్రస్తుతం ఒక జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులను నమ్మి నలుగురు వచ్చేవారు లేరని ఆ నలుగురు కాస్త మాకెందుకు లేనిపోని సమస్యలు వాళ్లింట్లో ఉండే మనుషులనే చంపుకుంటున్నారని మనం కాస్త వాళ్ల దగ్గరికి వెళ్ళిపోతే మనకెందుకు ఈ రాజకీయం అనేటువంటి పరిస్థితికి వాళ్ల ఫ్యామిలీ దిగజారిపోయే పరిస్థితికి వచ్చిందని, రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత వాళ్ల మీద ప్రజలకు ఎవరికీ నమ్మకాలు లేవు. కాకపోతే, వాళ్ల రౌడీయిజం, వాళ్లు చేసే విధి విధానాలు, ఆ హింస, వాళ్లు కేసులు పెట్టించడం, ఆస్తి నష్టము ఇలాంటివన్నీ ఎన్నో చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిని ఆ రోజుల్లో కూడా బీటెక్ రవి లాంటి వ్యక్తి కూడా ఉండి ఉంటే తెలుగుదేశం పార్టీ ఏనాడో పులివెందులలో జెండా ఎగరవేసేదని, గట్టి భరోసా, దేనికైనా దమ్ముగా నిలబడేటువంటి వ్యక్తి బీటెక్ రవి అని?అలాంటి నాయకుడు ఆ రోజు ఉండి ఉంటే ఈ రోజు ఇంత దూరం వచ్చి ఉండేవాళ్ళు కూడా కాదు. ఇంత రోజు రాజశేఖరరెడ్డి సీఎం అయి ఉండేవాడో కాదో తెలియదు, కానీ ఈ రోజు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కూడా వీళ్ల ఇలాంటి పేర్లు వినిపించి ఉండేవి కాదని ఎందుకంటే బీటెక్ రవి లాంటి వ్యక్తులు లేకనే వాళ్ల ఇన్ని రోజులు కొనసాగాయని విమర్శించారు

# బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటులో ముఖ్యమంత్రి కలుగ చేసుకోవాలి

**- పాకాల లో వక్తల డిమాండ్ కన్వీనర్ కుప్పాల గిరిధర్**


తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 మే

తిరుపతి పాకాల మండలంలో తారీఖున రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు పాకాల రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు గొప్ప ర్యాలీని నిర్వహించారు.రైల్వే ఇన్స్ట్యు ట్ నందు సభను ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంతానికి రైల్వేల పరంగా జరుగుతున్న అన్యాయాలను గురించి బాలాజి డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాలగిరిధర్ కుమార్ మాట్లాడుతూ నాయ్యం జరగని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.శాంతియుతంగా నాయకులను కలసి విన్నవిస్తుంటే ఏమాత్రం స్పందనరావడం లేదని, బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటులో ముఖ్యమంత్రి కలుగ చేసుకొని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు బాలాజీ రైల్వే డివిజన్ ను సీఎం గారి సొంతనియోజకవర్గమైన చంద్రగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారుదక్షిణ కోస్తా రైల్వే విశాఖ జోన్ లో అయిదో డివిజన్ గా బాలాజీ రైల్వే డివిజన్ ను ఏర్పాటు చేయాలని కోరారులేనిపక్షంలో గుంటూరు డివిజన్ ను ఇక్కడకు తరలించాలని కోరారుగుంటూరు విజయవాడ డివిజన్లు పక్కపక్కనే 30 ఎఎ దూరంలో వున్నవి2003 లో తిరుపతి నుండి డివిజన్ గుంటూరు కి తరలి వెళ్ళిందితిరుపతి నుండి పాకాల వరకు రైల్వే హబ్ గా తీర్చిదిద్దేందుకు ఇది మంచి అవకాశమని చెప్పారుఎలక్ట్రిక్ లోకో షెడ్, సిబ్బంది జోనల్ ట్రైనింగు సెంటర్స్ మరియు పిట్ లైన్స్ నీ పాకాల లో ఏర్పాటు చేయాలని కోరారుబ్రిటిష్ కాలం నుండికూడా చాల ప్రాముఖ్యత కల్గిన ప్రాంతమని గుంతకల్ తరువాత అంతటి గుర్తింపు కల్గిన స్టేషన్ అని ఇక్కడ వందల ఎకరాలు రైల్వే భూమి ఉందని దానిని సద్వినియోగం చేసుకొనుటకు ఎన్నో అవకాశాలు ఉన్నా పట్టించుకోవడం లేదని తిరుపతి లోని పిట్ లైన్ లు ఇక్కడికి మారుస్తున్నామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.చైర్మన్ యం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డి.ఆర్.మహల్ బ్రిడ్జి ఆర్.సి.రోడ్ బ్రిడ్జి గాని చెన్నయ్ వెళుతున్న గరుడాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును ఉద్యమాలు చేసి పోరాడితే ఈ రోజు వీటినిసాదించుకొన్నామని ఈ ప్రాంతానికి డివిజన్ అవసరమని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇచ్చి చెప్పడం జరిగిందని



తెలిపారు.కే.వి.చౌదరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విరివిగా మామిడి, అరటి, టమోట,నిమ్మ,బొప్పాయి లాంటి వాణిజ్య పంటలను ఎగుమతులు చేసుకునేఅవకాశం ఉంటుందని వీటి ద్వార వ్యాపారులకు,రైతులకు మేలుజరుగుతుందని తెలిపారు.అధ్యక్షులు బుజ్జి బాబు నాయుడు మాట్లాడుతూ ఒకప్పుడు స్టీమ్ లోకో ఇంజిన్ లతో అతి పెద్ద షెడ్ కలిగి వేలమంది ఉద్యోగులతో వందలసంఖ్యలో రైల్వే కాలనీఇండ్లు బ్రిటిష్ కాలం నాటి పెద్ద పెద్ద బంగాళాలతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని నేడు కళా విహీనంగా ధట్టమైన ముళ్లపొదలతో అడవి వాతవరణాన్ని తలపిస్తున్నదని తెలిపారు.మరియు చుట్టుప్రక్కల ప్రతి గ్రామంలోను పదుల సంఖ్యలో లైల్వేలో ఉద్యోగాలు చేసిన కుటుంబాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలని అంతవరకు పోరాటం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పుష్పరాజ్, వై యస్ బాబు, శేషగిరి రావు, రాధాకృష్ణ, నిఖిల్, అఖిల్, శ్రీహరి, అనిల్ నీలాద్రి, నీలేష్ కృష్ణమూర్తి, రాజేంద్ర నాయుడు వెంకటేష్ , దొరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# హంసవాహనంపై సరస్వతి స్వరూపుడై భక్తులను కటాక్షించిన గోవిందరాజస్వామి






తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 మే తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన ఆదివారం రాత్రి శ్రీ గోవిందరాజస్వామివారు సరస్వతి దేవి అలంకారంలో హంసవాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇచ్చి అభయప్రదాతగా వెలుగొందారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది.వాహనం ముందు వృషభాలు, అశ్వాలు, గజరాజులు నడుస్తుండగా... చెక్కభజనలు, కోలాటాలు, గోవింద నామస్మరణలతో తిరుపతి మాడవీధులు మారుమోగాయి. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవను తిలకించిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి దివ్యానుభూతిని పొందారు.హంసవాహనం జ్ఞానానికి ప్రతీకబ్రహ్మవాహనమైన హంస జ్ఞానానికి, వివేకానికి ప్రతీకగా పురాణాలు పేర్కొంటాయి. పాలను నీటిని వేరుచేసే హంస స్వభావం ఆత్మానాత్మ వివేకానికి సంకేతం. అందుకే పరమాత్మతో ఏకత్వం పొందిన మహనీయులను "పరమహంసలు"గా ఉపనిషత్తులు అభివర్ణించాయి. భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తిని ప్రసాదించేందుకే శ్రీహరి హంసవాహనాన్ని అధిరోహిస్తాడని ఆధ్యాత్మిక గ్రంథాలు వివరిస్తున్నాయి.ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనుంజయులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ చికిత్స శిబిరంకు విశేష స్పందన.

**- డా. యస్ యఫ్. బాషా**



వేంపల్లె కదిలించే వార్త మే 24

వేంపల్లె లోని భాషా ఆసుపత్రిలో ఆదివారం ఉచిత క్యాన్సర్ గుర్తింపు చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత శిబిరాన్ని ప్రజలు,రోగులు సద్వినియోగం చేస్తున్నారు అని అన్నారు. కడప వైద్యు డు వంశీ విహారి రోగులను పరీక్షించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ అమీన్ సొసైటీ అధ్యక్షుడు డా.బాషా , వైద్యురాలు షాహినా, సిబ్బంది పాల్గొన్నారు

# UPSC సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష--2026 కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ.

**- పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష.**

**- భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థుల సౌకర్యాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**- మధ్యాహ్నం నిర్వహించే రెండవ పేపర్‌కు ప్రత్యేక ఏర్పాట్లు.**

**- ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచనలు.**



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 24 మే తిరుపతి జిల్లాలోఈ రోజు నిర్వహిస్తున్న ఖూాజ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు--2026 సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్. మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం మరియు శ్రీ పద్మావతి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారుపరీక్షల నిర్వహణ విధానం, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాల్‌లో అమలు చేస్తున్న నిబంధనలను అధికారులు పరిశీలించారుజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే మధ్యాహ్నం నుండి నిర్వహించనున్న రెండవ పేపర్‌కు సంబంధించి అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పోలీసు బందోబస్తు, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులతో మాట్లాడి సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.

## తిరుపతి జిల్లాలో యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు - 2026 నిర్వహణ పరిశీలకులు శ్రీ శేషగిరి బాబు ఐఏఎస్ సాదర స్వాగతం.



తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 మే

తిరుపతిలోయూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఖూాజ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ పరీక్షలు - 2026 నిర్వహణ తిరుపతి జిల్లా పరిశీలకులు శ్రీ శేషగిరి బాబు ×ూూ తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఆదివారం ఉదయం తిరుపతి లోని పద్మావతి అతిథి గృహంలో యూ.పి.ఎస్.సి జిల్లా పరిశీలకులు శేషగిరి బాబు ఐ.ఏ.ఎస్ జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్. మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు.


# బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దాలి.. రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్.



తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 మే

తిరుపతిలోఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల నాటికి బిజెపి జెండా ఎగిరే స్థాయికి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటన ముగించుకుని తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆయన నంద్యాల వెళ్లే రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన నాయకులతో మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు. ఆ పథకాల ఫలితాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని ఆశిస్తున్నారని, బీజేపీ ఆ ఆశలకు కేంద్రబిందువుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాటం, కేంద్ర పథకాల ప్రచారం ద్వారా ప్రతి కార్యకర్త పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ ఉపాధ్యక్షుడు పృథ్వి రెడ్డి సభ్యులు అరుణ్ రాయల్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వరప్రసాద్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పార్థసారథి బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మస్తాన్ బిజెపి నాయకులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి రామ్ కుమార్ మల్లారపు రవిప్రసాద్ పురుషోత్తం నాయుడు శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-145



ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః ।
ఆలస్యమూలమఖిలం దుఃఖమిత్యభిధీయతే ॥
తాత్పర్యం.

కష్టపడి పనిచేసే వారి చెంతకే విజయము చేరుతుంది. ఆలస్యం జీవనాన్ని వెనక్కి నెడుతుంది. శ్రమే అభివృద్ధికి మూలం. శ్రమ లేకుండా ఫలితం రాదు. కృషి మనిషిని శక్తివంతునిగా మారుస్తుంది.

సమయం వృథా చేయకూడదు.

నిరంతర శ్రమే విజయానికి మార్గం.


-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ప్రతిరోజూ 15 నిమిషాలు కేటాయిస్తే ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చని తెలుసా?



ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన ..ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన, నిద్ర లేకపోవడం%ఆ% ఇవన్నీ సాధారణమే అవుతున్నాయి.కానీ వీటిని ఎదుర్కొనే మ్యాజిక్ మార్గం ఏంటంటే? యోగా! ముఖ్యంగా ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు). రోజుకి ఒక్క గంట కాలేదా, ఒత్తిడిగా ఉన్నప్పుడు 10-15 నిమిషాలు చేసినా మంచి ఫలితం ఉంటుంది. మనసు కూల్‌గా, శరీరం ఫ్రెష్‌గా ఉంటాయి. ఏ ఆసనాలు ఒత్తిడిని తగ్గిస్తాయో తెలుసుకుందాం.. పద్మాసనంయోగా మొదలు పెట్టేందుకు మొదటి ఆసనం ఇది. మామూలుగా కూర్చునే స్థితి. మార్నింగ్ టైంలో ఫ్రెష్ ఎయిర్ ఉన్న ప్లేస్‌లో కూర్చోండి. కాళ్లు క్రాస్‌లెగ్డ్‌గా పెట్టుకోండి. నిటారుగా కూర్చుని చేతులు మోకాళ్ల మీద పెట్టుకోవాలి. కళ్లు మూసుకుని ప్రాణాయామం చేయాలి. ఇది మనసుకి ప్రశాంతత ఇస్తుంది. శ్వాస తప్ప మరేమీ ఆలోచించకుండా చేస్తుంది. స్ట్రెస్ వచ్చినప్పుడు ఈ పోజ్‌లో కూర్చొని డీప్ బ్రీత్ తీసుకుంటే మనసు తేలికపడుతుంది.

## మార్నింగ్ లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తున్నాయా? కారణాలు ఇవే!



%ఎఘశ్రీష్ట ఝతీవ%: మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు..శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి.చేతులు, కాళ్ళలో జలదరింపుకు కారణమేమిటి?చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ %దీ%12, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%1, విటమిన్ %జు%, విటమిన్ %దీ%9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ %దీ%12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చు.ఇది కూడా చదవండి: %ఝర్బ ౧ఱజూం%: మీ ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఈ పనులు అస్సలు చేయకూడదు.. వాస్తు నిపుణుల హెచ్చరికమధుమేహం:మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది.కిడ్నీ ఫెయిల్యూర్ కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

### పోషకాల గని బెల్లం.. ఇలా తిన్నారంటే తక్షణ శక్తి, రెట్టింపు లాభాలు..

బెల్లం కాల్షియం, మెగ్నీషియం, విటమిన్లతో నిండిన సహజ స్వీటెనర్. ఇది శరీరానికి శక్తినిచ్చి, జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. రక్తహీనత, ఋతు సమస్యలు, మలబద్ధకం వంటి వాటికి సహాయపడుతుంది. నువ్వులు, పసుపు, నెయ్యి వంటి వాటితో కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తి, జుట్టు ఆరోగ్యం, ఎముకల బలం పెరుగుతాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన బెల్లం మన పూర్వీకుల గొప్ప కానుక.బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. తియ్యటి బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా లభిస్తాయి. వీటితో పాటు, ఇందులో విటమిన్లు బి-కాంప్లెక్స్, సి, డి2, ఇ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, బి-కాంప్లెక్స్, విటమిన్లు సి, డి2, ఇ లతో సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తరచుగా తినడం వల్ల శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు, మలబద్ధకం, ఋతు నొప్పులు, రక్తహీనతకు పూర్వీకులు దీనిని ఉపయోగించారు. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రెట్టింపు ప్రయోజనాల కోసం బెల్లంను కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.నువ్వులు, బెల్లం కలిపి తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు తగ్గుతాయి. పప్పు ధాన్యాలతో కలిపి తినడం వల్ల శరీర శక్తి పెరుగుతుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. పసుపుతో కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతుల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో జ్వరం, మంట తగ్గుతుంది. మెంతులతో కలిపి తింటే.. ఇది జుట్టును ఆరోగ్యంగా ఉంచి బూడిద జుట్టును నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.


## పరగడుపున ఉప్పు నీళ్లు తాగితే శరీరంలో ఏం మార్పులు జరుగుతాయో తెలుసా?



ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో ..ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో కూడా ఉంటాయి. శరీరంలో సోడియం స్థాయి తగ్గితే చాలా సమస్యలు ఎదురవుతాయి.అయితే రిఫైన్డ్? సాల్ట్? మన ఆరోగ్యానికి హానికరం. రిఫైన్డ్? ఉప్పు కాకుండా హిమాలయన్? సాల్ట్?, రాక్? సాల్ట్?, పింక్? సాల్ట్?, అన్?రిఫైన్డ్? సాల్ట్? వాడటం మంచిది. ఉప్పులోని అయొడిన్? థైరాయిడ్? పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే రోజూ పరగడపునే ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..ఎలా పనిచేస్తుంది..రోజూ పరగడపున ఒక గ్లాసు ఉప్పు కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇది శరీరానికి ఒక పవర్? బూస్టర్?లా పనిచేస్తుందంటున్నారు. ప్రాచీన కాలం నుంచీ ఉన్న ఈ చిట్కాని పాటించడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ఉప్పు నీరులో సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడతాయి. నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఉదయాన్నే ఉప్పు నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్యలు దూరమవుతాయి. జిమ్‌కి వెళ్ళేముందు తాగితే, వర్కౌట్ ఎనర్జీ డబుల్ అవుతుంది! పరిశోధనల ప్రకారం, ఈ ఎలక్ట్రోలైట్లు మన శరీరంలోని కణాలను రీచార్జ్ చేస్తాయి, ఫలితంగా మొత్తం రోజు ఫ్రెష్‌గా ఉంటాం. ఇది కేవలం ఒక డ్రింక్ కాదు.. శరీరానికి ఒక ఎనర్జీ బూస్టర్?లా పనిచేస్తుంది! ఉప్పు నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ (%ఎజశ్రీ%) ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణ ఎంజైమ్‌లను స్టిమ్యులేట్ చేస్తుంది. ఫలితంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది, పోషకాలు మెరుగ్గా శోషించబడతాయి. గ్యాస్ట్రిక్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఉప్పు నీరు శరీరంలోని మైక్రోస్కోపిక్ టాక్సిన్‌లను, ఫెకల్ మ్యాటర్‌ను ఫ్లష్ అవుట్ చేస్తుంది, ఇది నేచురల్ డిటాక్స్ మెథడ్?లా పనిచేస్తుంది! చర్మ సమస్యలు ఎక్జిమా, స్కిన్ పసోరియాసిస్ వంటివి తగ్గుతాయి, మినరల్స్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు, అలర్జీ వంటి శ్వాసకోశ సమస్యలకు ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. గొంతు నొప్పి ఉన్నప్పుడు ఉప్పునీటితో పుక్కిలిస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా బూస్ట్ చేస్తుంది, ఫలితంగా రోజువారీ ఇన్ఫెక్షన్‌లు తగ్గుతాయి.ఎలా చేయాలి..1 గ్లాసు గోరు వెచ్చని నీటిలో 1/4 టీస్పూన్ ఉప్పు కలిపి తాగాలి. హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా అన్-రిఫైన్డ్ సాల్ట్ ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది.

ఉదయం పరగడపునే తాగాలి. అయితే అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్న వాళ్లు ఉప్పు నీటి జోలికి పోకపోవడమే మంచిది. అధిక మోతాదులో తాగితే దుష్ప్రభావాలు కలుగుతాయి. కావున మితంగా తాగితేనే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పోషకాహారం, వ్యాయామం తప్పనిసరిగా అలవాటుగా మార్చుకుంటే ఎలాంటి అనారోగ్యం దరిచేరదు. పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే జారీ చేయబడినవి.. వీటిని మేం ధృవీకరించలేదు.. వీటిపై మీకు సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించండి.ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో ..ఉప్పు ఆరోగ్యానికి అంత మంచిది కాదనేది చాలామంది నిపుణులు చెబుతున్న మాట. ఉప్పు లేకుండా చేసే పలు వంటలు కూడా వచ్చేశాయి. ఉప్పు వల్ల అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. అయితే మన శరీరానికి కావలసిన పోషకాలు ఉప్పులో కూడా ఉంటాయి. శరీరంలో సోడియం స్థాయి తగ్గితే చాలా సమస్యలు ఎదురవుతాయి.అయితే రిఫైన్డ్? సాల్ట్? మన ఆరోగ్యానికి హానికరం. రిఫైన్డ్? ఉప్పు కాకుండా హిమాలయన్? సాల్ట్?, రాక్? సాల్ట్?, పింక్? సాల్ట్?, అన్?రిఫైన్డ్? సాల్ట్? వాడటం మంచిది. ఉప్పులోని అయొడిన్? థైరాయిడ్? పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే రోజూ పరగడపునే ఉప్పు కలిపిన నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..ఎలా పనిచేస్తుంది..రోజూ పరగడపున ఒక గ్లాసు ఉప్పు కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయంటు న్నారు నిపుణులు. ఇది శరీరానికి ఒక పవర్? బూస్టర్?లా పనిచేస్తుందంటున్నారు. ప్రాచీన కాలం నుంచీ ఉన్న ఈ చిట్కాని పాటించడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. ఉప్పు నీరులో సోడియం, పొటాషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడతాయి. నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఉదయాన్నే ఉప్పు నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్యలు దూరమవుతాయి. జిమ్‌కి వెళ్ళేముందు తాగితే, వర్కౌట్ ఎనర్జీ డబుల్ అవుతుంది! పరిశోధనల ప్రకారం, ఈ ఎలక్ట్రోలైట్లు మన శరీరంలోని కణాలను రీచార్జ్ చేస్తాయి, ఫలితంగా మొత్తం రోజు ఫ్రెష్‌గా ఉంటాం. ఇది కేవలం ఒక డ్రింక్ కాదు.. శరీరానికి ఒక ఎనర్జీ బూస్టర్?లా పనిచేస్తుంది! ఉప్పు నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణ ఎంజైమ్‌లను స్టిమ్యులేట్ చేస్తుంది. ఫలితంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది, పోషకాలు మెరుగ్గా శోషించబడతాయి. గ్యాస్ట్రిక్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఉప్పు నీరు శరీరంలోని మైక్రోస్కోపిక్ టాక్సిన్‌లను, ఫెకల్ మ్యాటర్‌ను ఫ్లష్ అవుట్ చేస్తుంది, ఇది నేచురల్ డిటాక్స్ మెథడ్?లా పనిచేస్తుంది! చర్మ సమస్యలు ఎక్జిమా, స్కిన్ పసోరియాసిస్ వంటివి తగ్గుతాయి, మినరల్స్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు, అలర్జీ వంటి శ్వాసకోశ సమస్యలకు ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది. గొంతు నొప్పి ఉన్నప్పుడు ఉప్పునీటితో పుక్కిలిస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా బూస్ట్ చేస్తుంది, ఫలితంగా రోజువారీ ఇన్ఫెక్షన్‌లు తగ్గుతాయి.ఎలా చేయాలి..1 గ్లాసు గోరు వెచ్చని నీటిలో 1/4 టీస్పూన్ ఉప్పు కలిపి తాగాలి. హిమాలయన్ పింక్ సాల్ట్ లేదా అన్-రిఫైన్డ్ సాల్ట్ ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఉదయం పరగడపునే తాగాలి. అయితే అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్న వాళ్లు ఉప్పు నీటి జోలికి పోకపోవడమే మంచిది. అధిక మోతాదులో తాగితే దుష్ప్రభావాలు కలుగుతాయి. కావున మితంగా తాగితేనే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పోషకాహారం, వ్యాయామం తప్పనిసరిగా అలవాటుగా మార్చుకుంటే ఎలాంటి అనారోగ్యం దరిచేరదు. పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే జారీ చేయబడినవి.. వీటిని మేం ధృవీకరించలేదు.. వీటిపై మీకు సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించండి.

## మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..



ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. మధుమేహం, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే 30 ఏళ్ల వయసులో ఈ పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేస్తున్నారు..ఈ రోజుల్లో, చిన్న వయసులోనే ఎన్నో అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతోంది. 30 ఏళ్ల వయసు వచ్చేసరికి మధుమేహం, గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. బిజీ జీవనశైలి, కెరీర్, వ్యక్తిగత జీవితం, పని ఒత్తిడి.. ఇలా అనేక విషయాలు చాలా మంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణమవుతాయి. ఇలాంటి సందర్భాలలో చాలా మంది తమ ఆహారం %-% జీవనశైలిని నిర్లక్ష్యం చేస్తారు.. ఇది చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి తరుణంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరం.. అంతేకాకుండా.. 30 ఏళ్ల తర్వాత ఈ మూడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇది తీవ్రమైన అనారోగ్యం నుంచి మిమ్మల్ని రక్షించగలదని పేర్కొంటున్నారు.ఎముక సాంద్రత పరీక్ష:30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత (%దీశీఅవ ణవఅంఱఎ ౧వర్‌ఱఅస్త్ర%) పరీక్ష చేయించుకోవాలి. పురుషుడైనా, స్త్రీ అయినా, 40 ఏళ్ల తర్వాత ఎముకలు వేగంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. మీరు 30 ఏళ్ల వయసులో పరీక్ష చేయించుకుంటే, మీకు తక్కువ ఎముక సాంద్రత ఉందో లేదో మీకు తెలుస్తుంది. ఇది మీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. 30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం..రక్తంలో చక్కెర పరీక్షలు:ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలో డయాబెటిస్ తీవ్రమైన సమస్యగా మారింది. యువకులు కూడా డయాబెటిస్ బాధితులుగా మారుతున్నారు. ప్రారంభంలో, ప్రజలు డయాబెటిస్‌ను గుర్తించకపోవచ్చు. డయాబెటిస్ అనేది ఎప్పటికీ తగ్గని వ్యాధి.. దీనిని నియంత్రించడం మాత్రమే సాధ్యమవుతుంది. 30 సంవత్సరాల వయస్సు తర్వాత, డయాబెటిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలను నివారించడానికి రక్తంలో చక్కెర పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం.. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష:30 సంవత్సరాల వయస్సు తర్వాత లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష రక్త కొలెస్ట్రాల్ %-% ట్రైగ్లిజరైడ్లను గుర్తించడంలో సహాయపడుతుంది. అధిక ట్రైగ్లిజరైడ్లు గుండె జబ్బుల హెచ్చరిక సంకేతం కావచ్చు. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష గుండె జబ్బులను నివారించడంలో సహాయపడుతుంది.మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. మధుమేహం, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే 30 ఏళ్ల వయసులో ఈ పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేస్తున్నారు..మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..ఈ రోజుల్లో, చిన్న వయసులోనే ఎన్నో అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతోంది. 30 ఏళ్ల వయసు వచ్చేసరికి మధుమేహం, గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. బిజీ జీవనశైలి, కెరీర్, వ్యక్తిగత జీవితం, పని ఒత్తిడి.. ఇలా అనేక విషయాలు చాలా మంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణమవుతాయి. ఇలాంటి సందర్భాలలో చాలా మంది తమ ఆహారం %-% జీవనశైలిని నిర్లక్ష్యం చేస్తారు.. ఇది చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి తరుణంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరం.. అంతేకాకుండా.. 30 ఏళ్ల తర్వాత ఈ మూడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇది తీవ్రమైన అనారోగ్యం నుంచి మిమ్మల్ని రక్షించగలదని పేర్కొంటున్నారు.ఎముక సాంద్రత పరీక్ష:30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత (%దీశీఅవ ణవఅంఱఎ ౧వర్‌ఱఅస్త్ర%) పరీక్ష చేయించుకోవాలి. పురుషుడైనా, స్త్రీ అయినా, 40 ఏళ్ల తర్వాత ఎముకలు వేగంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి.

## ఓరీ దేవుడో తల్లిపాలలో యురేనియం గుర్తింపు..! శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..

బిహార్‌లోని బాలింతల తల్లిపాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, శిశువులకు దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు రావచ్చని వైద్యులు హెచ్చరించారు. అయితే, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నమూనాలు అనుమతించదగిన పరిమితి కంటే తక్కువగానే ఉన్నాయని స్పష్టం చేసింది.ఓరీ దేవుడో తల్లిపాలలో యురేనియం గుర్తింపు..! శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..నవజాత శిశువుకు తల్లి పాలు ఉత్తమ ఆహారం. కానీ, ఇప్పుడు అవే విషంగా మారే ప్రమాదం ముంచుకొస్తోంది. తాజా పరిశోధనలో తల్లి పాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ షాకింగ్ ఘటన బీహార్‌లో వెలుగు చూసింది. బీహార్‌లోని 6 జిల్లాల్లో జరిగిన పరిశోధనలో 40 మంది బాలింతల తల్లిపాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ యురేనియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, శిశువులు దీర్ఘకాలంలో క్యాన్సరేతర సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు.చాలా కాలంగా భూగర్భ జలాల్లో ఉన్న ఈ విషపూరిత మూలకం నవజాత శిశువుల శరీరాలకు నేరుగా చేరుకుంటుందని చెబుతున్నారు. అయితే, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అధ్యయనంలో పేర్కొన్న యురేనియం నమూనాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతించదగిన పరిమితి కంటే తక్కువగానే ఉన్నాయన్నారు.ఈ పరిశోధనను పాట్నాకు చెందిన మహావీర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ అరుణ్ కుమార్, ప్రొఫెసర్ అశోక్ ఘోష్ నేతృత్వంలోని బృందం నిర్వహించింది. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ అశోక్ శర్మ, అతని బృందం కూడా ఇందులో పాల్గొన్నారు.ఇవి కూడా చదవండి 6 జిల్లాల నుండి 40 మంది తల్లుల పాల నమూనాలను పరీక్షించారు. అక్టోబర్ 2021, జూలై 2024 మధ్య నిర్వహించిన




ఈ అధ్యయనంలో, భోజ్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్, ఖగారియా, కతిహార్, నలంద నుండి 17%-%35 సంవత్సరాల వయస్సు గల 40 మంది తల్లుల నుండి పాల నమూనాలను సేకరించారు. అన్ని నమూనాలలో యురేనియం (238) ఉన్నట్టుగా గుర్తించారు..

పోలండ్‌లోని నోటెకా అభయారణ్యంలో ఈ భవంతి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. నదిలో కృత్రిమ దీవిని ఏర్పాటు చేసుకుని, దానిపై మధ్యయుగాల శైలిలో దాదాపు ఎనిమిదేళ్లుగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించిన వివరాలు ఇప్పటికీ పూర్తిగా ఎవరికీ తెలియవు. ఎవరు ఎందుకు ఈ భవంతిని నిర్మిస్తున్నారనే దానిపై అనేక వదంతులు ప్రచారంలో ఉన్నాయి. ఈ భవంతి నిర్మాణాన్ని 2015లో ప్రారంభించారు. దీని నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. ఇది 2025 నాటికి పూర్తి కాగలదని అంచనా. అభయారణ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించి జనాలకు కొంత ఆలస్యంగా తెలిసింది. దీనిపై స్థానిక పర్యావరణవేత్తలు గగ్గోలు చేయడంతో 2020లో ఏడుగురు కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణం సాగుతున్నా, దీనిపై పట్టించుకోనందుకు స్థానిక గవర్నర్‌కు పదవి ఊడింది.

అయినా, ఈ భవంతి నిర్మాణం వెనుక ఎవరు ఉన్నారనేది మాత్రం స్పష్టంగా బయటపడలేదు. ఈ పరిణామాల తర్వాత కూడా ఈ భవంతి నిర్మాణం యథా ప్రకారం కొనసాగుతూనే ఉంది. ఈ భవంతి నిర్మాణానికి దాదాపు 75 మిలియన్ పౌండ్లు (రూ.78.94 కోట్లు) ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ భవంతి నిర్మాణం వెనుక జాన్ కుల్సిక్ అనే పోలిష్ కోటీశ్వరుడు ఉన్నట్లు ఒక వదంతి ప్రచారంలో ఉంది.

నిజానికి అతడు ఈ నిర్మాణం ప్రారంభించే నాటికే 2015లో మరణించాడు. అయితే, తాను జీవించి ఉండగానే, మరణించినట్లు ప్రచారం చేసుకుని, తెరవెనుక ఉండి ఈ నిర్మాణం కొనసాగిస్తున్నాడనే ప్రచారం బలంగా ఉంది. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయడానికి పోలిష్ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, అవేవీ నెరవేరలేదు. అలాగే ఈ నిర్మాణం వెనుక ఎవరున్నారో, దీనిని ఏ ఉద్దేశంతో నిర్మిస్తున్నారో ఇప్పటి వరకు బయటపడకపోవడమే

# వివాదాస్పద భవంతి



# 2023లో గూగుల్‌లో అత్యధికంగా ఏ ఫుడ్ కోసం వెతికారో తెలుసా?



**ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంది. మరికొన్ని రోజుల్లోనే 2024లో అడుగు పెట్టబోతున్నాం. కొత్త ఏడాదికి స్వాగతం పలకడానికి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 2023లో ఫ్యాషన్, బ్యూటీ, ఫుడ్ విషయంలో అనేక కొత్త ట్రెండ్స్ వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫుడ్ రెసిపిల్లోనూ వెరైటీ ప్రయోగాలెన్నో చూశాం. అలా 2023లో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన 10 ఆహార పదార్థాలుఏంటో చూసేద్దాం.**

### మిల్లెట్స్

2023 సంవత్సరంలో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ఆహార పదార్థాల్లో మిల్లెట్స్? పేరు ముందుంది. మిల్లెట్స్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు తెలుసుకోవడానికి నెటిజన్లు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించారు. దీనికి ప్రధాన కారణం.. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఐక్యరాజ్యసమితి 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడమే.

### అవకాడో

అవకాడో ఒక అమెరికన్ ఫ్రూట్. దీన్ని తెలుగులో వెన్నపండు అంటారు. గూగుల్‌లో అత్యధికంగా వెతిక ఆహార పదార్థాల్లో అవకాడో ఒకటి. అవకాడలో విటమిన్లు, ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫ్రూట్‌కి బాగా డిమాండ్ ఉంది. అరటిపండు కంటే అవోకాడోలో ఎక్కువ పొటాషియం ఉంది. అవకాడో తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకు అవకాడోను పలు స్మూతీల్లో, సలాడ్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది కాస్త కాస్ట్‌లీ అయినప్పటికీ అవకాడోలోని పోషకాలు, హెల్తీ ఫ్యాట్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ కారణంగానే గూగుల్ మోస్ట్ సెర్చ్‌డ్ ఫుడ్ ఐటెమ్స్‌లో ఒకటిగా నిలిచింది.

### మటన్ రోగన్ జోష్

గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేసిన ఫుడ్ ఐటమ్స్‌లో మటన్ రోగన్ జోష్ మూడో స్థానం దక్కించుకుంది. ఇది పాపులర్ కశ్మీరీ వంటకం. నాన్ లేదా రైస్‌తో తినే ఈ స్పైసీ ఫుడ్‌కు మంచి ఆదరణ ఉంది. ఈ ఏడాది ఎక్కవుగా సెర్చ్ చేసిన టాప్-3 ఐటెం ఇది.

### కతి రోల్స్

2023లో గూగుల్‌లో ఎక్కువగా వెతికిన ఆహార పదార్థాల్లో కతి రోల్స్ నాలుగో స్థానంలో నిలిచింది. కోల్‌కతాలోని పాపులర్ స్ట్రీట్‌ఫుడ్స్‌లో ఇది ఒకటి. రోల్స్‌లో స్టఫింగ్ కోసం వెజ్ లేదా నాన్‌వెజ్‌ను ఎంచుకోవచ్చు. వీటిని చట్నీ లేదా సాస్‌తో వడ్డిస్తారు.

### టిన్ట్ ఫిష్

చేపల్లో ప్రోటీన్, ఒమేగా-2 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. 2023లో ఎక్కువగా సెర్చ్ చేసిన వంటకాల్లో టిన్ట్ ఫిష్ కూడా ఉంది. సలాడ్,శాండ్‌విచ్, పాస్తా,,క్యాస్రోల్ వంటకాల్లో ఎక్కువగా టిన్ట్ ఫిష్‌ను ఉపయోగిస్తారు.



# చల్లని పొదరిల్లు





మధ్యలో ఓ నాలుగు రోజులు వానలు దంచికొట్టాయి. వాతావరణం కొంత చల్లగా అనిపించింది. మళ్లీ ఎండలు ముదురుతున్నాయి. వేసవి తీవ్రత తెలిసివస్తున్నది. బయట వాతావరణం ఎలా ఉన్నా.. ఇంటికొచ్చాక అయినా చల్లగా అనిపించకపోతే.. నరకమే. చల్లదనం అనేది కొంతవరకు మనసుకు సంబంధించిన వ్యవహారం కూడా. ఎరుపు, నీలం, గోధుమ.. తదితర ముదురు వన్నెలు మనమనసును బెదరగొడతాయి. గోడలకు లేత వర్ణాలనే ఎంచుకోవాలి. ఆ చల్లని రంగుల మధ్య సముద్రతీరంలో ఉన్న అనుభూతి పొందుతాం. మినీ ఫౌంటెన్‌ను గది అలంకరణలో భాగం చేసుకోండి. ఆ జల్లుల చల్లదనాన్ని ఆస్వాదిస్తూ కాసేపు ఎండవేడిని మరిచిపోండి. కొన్ని అత్తర్లు చల్లని అనుభూతిని ఇస్తాయి. ఇంకొన్ని ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఉదాహరణకు పెప్పర్‌మింట్ ఆయిల్‌కు చల్లదనపు గుబాళింపులు పంచే గుణం ఉంది. సాధ్యమైనంత వరకు కాటన్, లినెన్ వస్త్రాలనే ధరించాలి. వాటికి శ్వాసించే గుణం ఉంటుంది. కాబట్టే, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేయవు. కర్టెన్లు, బెడ్‌షీట్స్, దుప్పట్లు.. దేనికైనా జై కాటన్ అనాల్సిందే. సింథటిక్ మెటీరియల్ వాతావరణంలో వేడిని సృష్టిస్తుంది. మన ఇంట్లో ఎయిర్ కండిషనర్ ఏ వైపున పెట్టామన్నదీ ముఖ్యమే. ఏసీని పడమర, ఉత్తర భాగాల్లో బిగించాలి. అప్పుడే గాలి సమంగా విస్తరిస్తుంది. గృహాలంకరణలో మొక్కలను కూడా భాగం చేయండి. తూర్పు, ఉత్తరం, ఈశాన్యం.. కుండీలు ఉంచేందుకు



# ఎల్లో కలర్ వాటర్ మిలన్!

కరీంనగర్, ఏప్రిల్ 17 : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు రైతులు అరుదైన ఎల్లో వాటర్ మిలన్ పండిస్తున్నారు. కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన మంద రాధ, తిరుపతి రైతు దంపతులు కొన్నేండ్లుగా సాగు చేస్తున్నారు. ఈ సారి కూడా నాలుగు ఎకరాల్లో పంట వేయగా ఎకరాకు సుమారు 15 టన్నుల దిగుబడి వస్తున్నట్టు రైతు మంద రాధ తెలిపారు. కిలోకు రూ. 20 చొప్పున రిలయన్స్, ఫ్యూర్ నేచర్, మోర్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు కొనుగోలు చేసుకుంటున్నారు. పైన పసుపు రంగులో కనిపించే ఈ కాయ లోపల ఎరుపు రంగులో ఉంటుంది. చూడగానే తినాలనిపించేలా, చాలా రుచిగా కూడా ఉంటుంది. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్లకు చెందిన బండారి వెంకటేశ్ కూడా ఈ రకం వాటర్ మిలన్ పండించారు.

# ఫ్రిజ్‌లో పెట్టి తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారం ఎంత వరకూ మంచిది. చల్లదనం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుంది అంటారు కదా! కూర, పప్పులాంటివి కూడా ఫ్రిజ్‌లో పెట్టుకుని మరుసటి రోజు తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుందన్నమాట నిజమే. అయితే రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేందుకు, వాటిని తీసి మళ్లీ తినేందుకు కొన్ని ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా, ఫ్రిజ్‌లో పెట్టిన ఏ పదార్థాన్ని అయినా బయటికి తీశాక.. గది ఉష్ణోగ్రతకు వచ్చేదాకా ఉంచి.. ఆ తర్వాతే వినియోగించాలి. దీన్ని ఇంగ్లిష్‌లో 'తావింగ్' అంటాం. పప్పు, కూరల్లాంటి వండిన పదార్థాలను నిల్వ చేయాలి అనుకుంటే.. వండిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అలా అయితేనే దాదాపు 48 గంటల వరకూ పాడవకుండా ఉంటాయి. రెండు గంటల తర్వాత నుంచీ వండిన పదార్థాల్లో బ్యాక్టీరియా పెరుగుదల మొదలవుతుంది. అదే వండని మాంసాన్ని నిలువ చేయాలంటే మాత్రం డీప్‌ఫ్రిజ్ ఉపయోగించాలి. అందులో ఉంచి ఫ్రీజర్ ఆన్ చేస్తే మాంసం రెండు రోజుల దాకా నిలువ ఉంటుంది. పండ్లూ, కూరగాయల్లాంటివి వారం నుంచి పది రోజుల దాకా పాడవకుండా ఉంటాయి. ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ప్రకారం ఉడికించిన ఏ పదార్థాన్ని అయినా.. ఎలాంటి వాతావరణంలో నిల్వ చేసినా.. గరిష్ఠంగా వారం రోజుల వరకు మాత్రమే తినాలి. అలాగే స్ట్రాబెర్రీలు, ములక్కాడలాంటి వాటిని గడ్డ కట్టించి మూడు, నాలుగు నెలలకుపైగా నిలువ ఉంచుతారు. అయితే అప్పటికప్పుడు తినే ఆహార పదార్థాలతో పోలిస్తే రోజుల తరబడి నిల్వ ఉంచిన వాటిలోని పోషక విలువలు సన్నగిల్లుతాయి. ఆస్తమా, సైనసైటిస్, శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మాత్రం ఆరోగ్య కారణాల రీత్యా నిలువ ఆహారానికి దూరంగా ఉండాలి. తాజా పదార్థాలను మాత్రమే తినడం మంచిది.

# విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి..

%మనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.



# రోగాల


ఎర్రటి ఎండలో కాస్తంత దూరం నడవగానే చెమటలు కారిపోతాయి. తీవ్రంగా అలసిపోతాం. దాహమేస్తుంది. ఆ సమయంలో నోరూరించే మిల్క్‌షేక్ కనిపిస్తే? మరో ఆలోచన లేకుండా లాగించేస్తాం. కమ్మకమ్మని.. చిక్కచిక్కని.. మిల్క్‌షేక్‌ను ఏ సీజన్‌లో అయినా కాదనలేం. బాదం, బనానా, మ్యాంగో, స్ట్రాబెర్రీ.. ఇలా రకరకాల షేక్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. నోటికి కాస్త రుచిగా అనిపించినా, వీటివల్ల ఆరోగ్యానికి చేటే అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వీటి కంటే పండ్లరసాలే మేలని సూచిస్తున్నారు.చాలామంది మిల్క్‌షేక్ అనగానే స్వచ్ఛమైన పాలు, పండ్లతో చేస్తారనుకుంటారు. నిజానికి అవేవీ అసలు పండ్లు కాదు. రుచి కోసం రసాయన ఫ్లేవర్స్ కలుపుతారంతే. నిజమైన పాలు, పండ్లు వాడినా కూడా.. ఈ కాంబినేషన్ సరికాదని చెబుతున్నది ఆయుర్వేదం. దీనివల్ల ఎన్నో జీర్ణ సంబంధ రుగ్మతలకు అవకాశం ఇచ్చినట్టే. గ్యాస్ట్రిక్ సమస్య, వికారం, ఎసిడిటీ, ఛాతీలో మంటతోపాటు పేగు సంబంధ వ్యాధులకు మిల్క్ షేక్స్ కారణం అవుతున్నాయట. అందులోనూ బనానా మిల్క్ షేక్స్ సైనస్ గ్రంథులపై ప్రభావం చూపుతాయట. మ్యాంగో మిల్క్‌షేక్ పేగు సమస్యలకు కారణం అవుతుందట. తయారీ సమయంలో కల్తీ నీళ్లు వాడినట్టయితే.. మరిన్ని రోగాలను పుచ్చుకున్నట్టే. కాబట్టి, జాగ్రత్త!



# పండంటి గోళ్లు



గోళ్లరంగు నెయిల్ ఆర్ట్‌గా మారి చాలా కాలమైంది. ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో పరిగెత్తే ఫ్యాషన్‌కి పిల్లకాలువలా తయారైంది. ఇప్పుడు చెర్రీపండ్ల అందాన్నీ సంతరించుకుని సరికొత్తగా ముస్తాబవుతున్నది. ఇన్‌స్టాగ్రామ్ సహా చాలా సోషల్ మీడియా మాధ్యమాల్లో బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్లంతా 'చెర్రీ నెయిల్స్'కే ఓటేస్తున్నారు. ఆకుపచ్చ ఆకులు, తొడిమెలతో ఎర్రటి చెర్రీ పండ్లు గోళ్ల మీద మెరుస్తు న్నాయి. మావీ పండంటి గోళ్లే అనిపించుకోవాలంటే ఈ ట్రెండ్ ఫాలో కావాల్సిందే!



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710